TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

జాతీయ తెలుగు దిన పత్రిక

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISH IN TELANGANA | సంపుటి : 1 | సంచిక: 15 | 8-6-2025 ఆదివారం | పేజీలు : 4 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, M Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagir

## సీఎం
## బక్రీద్ శుభాకాంక్షలు



హైదరాబాద్,(సందేశం టైమ్స్) : బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వేర్వేరు ప్రకటనల్లో శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ త్యాగానికి ప్రతీక అని, భాగస్వామ్యం, దానధర్మం, గౌరవం, అవసరమైన వారికి సాయం చేయడం ఈ పండుగ ఉద్దేశాలని గవర్నర్ పేర్కొన్నారు. దైవభక్తి, త్యాగ నిరతికి బక్రీద్ అద్దం పడుతుందని.. దాతృత్వాన్ని మించి మరొకటి లేదనే స్ఫూర్తిని ఈ పండుగ చాటిచెబుతోందని సీఎం పేర్కొన్నారు. ఇటు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

## కాళేశ్వరం కొట్టిన దెబ్బ.. ఈటెలపై తుమ్మల ఫైర్

2 లో




## తెలంగాణ కేబినెట్ విస్తరణకు
## ముహూర్తం ఫిక్స్

హైదరాబాద్, (సందేశం టైమ్స్) : గత కొన్ని నెలలుగా తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేపు (ఆదివారం) తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుంది. మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి.ఇటీవల మీనాక్షీ నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు.

మిగతా 2లో...

## ఘనంగా బక్రీద్ వేడుకలు



హైదరాబాద్,(సందేశం టైమ్స్): త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహిస్తున్నారు.

పండుగ సందర్భంగా హైదరాబాద్‌తోపాటు గ్రామాలు, పట్టణాల్లోని మసీదులు, ఈద్గాలకు తెల్లవారుజాము నుంచే క్యూకట్టారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటున్నారు. కొత్తబట్టలు ధరించి పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఈద్గా మైదానంలో జరిగిన ప్రార్థనలకు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

పెద్దపల్లిలో ఘనంగా బక్రీద్ వేడుకలు .. బక్రీద్ పర్వదిన వేడుకలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. శనివారం జిల్లా కేంద్రం శివారులోని ఈద్గా వద్ద వేలాదిగా తరలివచ్చిన ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. అనంతం కబరస్థాన్ లో మరణించిన పెద్దలకు పుష్పాంజలి ఘటించారు.

## ఖజానా ఖాళీ!
## లోన్ కోసం వెయిటింగ్

- తెలంగాణ ఆదాయం, ఖర్చులపై కాగ్ నివేదిక
- ఏప్రిల్ నెల ఆదాయం ?16,473
- శాలరీస్, పెన్షన్స్, అప్పులపై వడ్డీలు, కిస్తీలకే ?12 వేల కోట్లు
- జీతాలకు ఏకంగా ?3968 కోట్లు
- పెన్షన్ల కోసం ?1569 కోట్లు చెల్లింపులు
- రుణాలపై వడ్డీలకు ? 2200 కోట్లు
- రుణ బకాయిలకు ?4 వేల కోట్లు
- కొంత సొమ్ము కాంట్రాక్టర్లకు చెల్లింపులు
- అభివద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత

2 లో



## ఏపీ గ్రీన్ కో ప్రాజెక్టు ఒక అద్భుతం: తెలంగాణ డిప్యూటీ సీఎం

ఇంటర్నెట్ డెస్క్:(సందేశం టైమ్స్): ఏపీలోని కర్నూలు జిల్లాలో నిర్మితమవుతోన్న పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్ట దేశానికి, ప్రపంచానికి మార్గదర్శిలా నిలిచిందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. దీనికి ఏపీని అభినందిస్తున్నానని ఆయన అన్నారు. తెలంగాణలో సింగరేణి బొగ్గు, ధర్మల్ పవర్‌తో పాటు పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ తీసుకోవాలని ఆలోచిస్తున్నామని అందుకోసవే, తెలంగాణ ప్రభుత్వం 2015 న్యూ ఎనర్జీ పాలసీ తెచ్చిందని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. తెలంగాణలో 2029-30 నాటికల్లా కనీసం 20 వేల మెగా వాట్స్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని భట్టి తెలిపారు. ఏపీలోని పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టను భట్టి ఇవాళ సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పాణ్యం మండలం పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి

మిగతా 2లో...


## ముస్లీం సోదరులకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి / గణపురం(సందేశం టైమ్స్): ముస్లీం సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు.

2లో...

## ఏఐజీ హాస్పిటల్‌లో అగ్నిప్రమాదం..
## చెలరేగిన మంటలు




హైదరాబాద్, (సందేశం టైమ్స్) : నగరంలోని గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఈరోజు (శనివారం) స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. అత్యవసర విభాగం వద్ద పార్కింగ్ చేసిన అంబులెన్స్‌లో ఒక్కసారిగా మంటలు చెలరే

మిగతా 2లో...

## రాష్ట్రానికి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష - కేటీఆర్



2 లో

(సందేశం టైమ్స్): తెలంగాణ రాష్ట్రంలో సాగు నీటి ప్రాధాన్యతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గోదావరి, కృష్ణా నదుల జలాల పరిరక్షణ కోసం గత పదేళ్లలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు రైతాంగానికి ఎంతో

## కేసీఆర్ ముందుచూపుతోనే
## కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం : హరీశ్ రావు



హైదరాబాద్, (సందేశం టైమ్స్) : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముందు చూపుతోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని, మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు కూలినట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని మాజీ నీటి పారుదల శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను హరీశ్‌రావు ఇచ్చారు. మొత్తంగా ప్రాజెక్టు ద్వారా 20.33 లక్షల ఎకరాలకు నీరందించామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మహారాష్ట్ర అభ్యంతరం చెప్పకుండా చర్చలు జరిపామన్నారు.

రైతు కన్నీరు తుడిచే వారిపై అభాండాలా? రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ విమర్శలు చేస్తోందని, పొలాలకు నీళ్లిచ్చి రైతు కన్నీళు తుడిచిన కేసీఆర్‌పై అభాండాలు వేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ గొంతు పిసికే ప్రయత్నం చేస్తున్నాయని చెప్పారు. కాళేశ్వరంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని, తాము చెప్పే విషయాలు నూటికి నూరుపాళ్ల నిజమన్నారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలు-వాస్తవాలు' అనే పేరుతో నేడు తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై%ా

కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్ ,బీజేపీ ఒక్కటై బీఆర్ఎస్ పై నిందలు వేస్తున్నాయని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడిన 45 రోజులకే మహారాష్ట్రకు వెళ్లి చర్చించి ఎటువంటి అభ్యంతరాలు చెప్పకుండా ఒప్పించామన్నారు. కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కి.మీ సొరంగాలు, 1,531 కి.మీ గ్రావిటీ కాలువలు, 98 కి.మీ ప్రెజర్ మెయిన్స్,

# ఏపీ గ్రీన్ కో ప్రాజెక్టు ఒక అద్భుతం: తెలంగాణ డిప్యూటీ సీఎం

విద్యుత్ ఉత్పత్తికి సిద్దంగా ఉందని, రానున్న రోజుల్లో పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టు నుంచి వివిధ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేయవచ్చని ఆయన తెలిపారు. తెలంగాణలో కూడా ఇలాంటి పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు.. పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టును సందర్శించానని భట్టి తెలిపారు.%పవర్ స్టోరేజ్ కోసం గ్రీన్ కో ప్రాజెక్టు వాడే టెక్నాలజీ అద్భుతంగా ఉందని, 4 వేల మెగా వాట్స్ సోలార్ పవర్, ఒక వెయ్యి మెగా వాట్స్ విండ్ పవర్, 1680 మెగా వాట్స్ జల విద్యుత్ ఉత్పత్తి చేసి పీక్ అవర్‌లో ఇతర రాష్ట్రాలకు సప్లై చేసేందుకు గ్రీన్ కో ప్రాజెక్టు సంసిద్ధంగా ఉందని భట్టి అన్నారు. గ్రీన్ కో ప్రాజెక్టులు దేశంలో ఇంకా రావాలని, వీటివల్ల దేశ జీడీపీ పెరుగుతుందని భట్టి స్పష్టం చేశారు.కాగా, జనవరిలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిన్నాపురంలోని గ్రీన్‌కో ప్రాజెక్టును సందర్శించారు. పనులను సమీక్షించారు. ఈ ప్రాజెక్టు వల్ల రాష్ట్రంతోపాటు దేశానికే మంచిపేరు వస్తుందని అన్నారు. ఇలాంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరోచోట లేదని పవన్ చెప్పారు. హెలికాప్టర్ ద్వారా గ్రీన్‌కో సోలార్‌పవర్ ప్రాజెక్టును పవన్ పరిశీలించారు.

# తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్

కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. రేపు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై ఈరోజు రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రి వర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. రేపు కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు దక్కే అవకాశం ఉంది. అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది.మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీ పడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇక రేవంత్ కొత్త టీం ఎవరనేది రేపు (మే 8) తెలిసే అవకాశం ఉంది.

# ఏఐజీ హాస్పిటల్‌లో అగ్నిప్రమాదం.. చెలరేగిన మంటలు

వాహనం నుంచి బయటకు పొగలు వ్యాపించాయి. మంటలు వ్యాపించడంతో రోగులు, రోగుల బంధువులు భయాందోళనకు గురై అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. మంటలను గుర్తించిన ఆస్పత్రి సిబ్బంది వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదంలో అంబులెన్స్ పూర్తిగా దగ్ధమైంది.

ఏఐజీ ఆస్పత్రికి నిత్యం రోగులు వస్తుంటారు. రద్దీగా ఉన్న ప్రాంతంలో ఈ ప్రమాదం జరగడంతో అంతా ఉలిక్కిపడ్డారు. అగ్నిప్రమాదంతో ఏఐజీ ఆస్పత్రి వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు కూడా అక్కడకు చేరుకుని 30 నిమిషాల పాటు శ్రమించి పూర్తిగా ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అయితే మంటలు ఎలా వచ్చాయనే దానిపై ఆస్పత్రి సిబ్బందితో పాటు ఫైర్ సిబ్బంది కూడా విచారణకు ఆదేశించారు. ఇదే ఆస్పత్రిలో గత కొద్దిరోజులుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ (%మీూా మీఘ్రస్త్రుఖత్‌ఱ +శీజూఱఅఫ్‌ష్ట్ర%) చికిత్స పొందుతున్నారు. ఆయనను పరామర్శించేందుకు బీఆర్‌ఎస్‌కు చెందిన రాజకీయ నేతలు ఆస్పత్రికి వచ్చి వెళ్తున్నారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖీశీతీఎవతీ వీఱఅఱర్‌వతీ ఖు=%) కూడా ఈరోజు ఉదయం ఆస్పత్రికి వచ్చి మాగంటి కుటుంబసభ్యులను పరామర్శించారు. వాళ్లకు ధైర్యం చెప్పారు. మాగంటి గోపీనాథ్‌కు అందుతున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వచ్చి వెళ్లిన కాసేపటికే అగ్నిప్రమాదం చోటు చేసుకోవడం సంచలనంగా మారింది. మాగంటిని పరామర్శించేందుకు బీఆర్‌ఎస్ నేతలతో పాటు కాంగ్రెస్ నేతలు కూడా ఆస్పత్రికి వస్తున్నారు. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్నారు.

అయితే ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగా ఉంది. అపస్మారస్థితిలో ఉన్న ఎమ్మెల్యేకు వైద్యులు వెంటిలేటర్‌పై చికిత్స అందజేస్తున్నారు. రెండు రోజుల క్రితం ఆయనకు ఛాతినొప్పి రావడంతో కుటుంబసభ్యులు వెంటనే ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు సీపీఆర్ చేశారు. ఆ తరువాత వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందజేస్తున్నారు. నిన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కూడా ఆస్పత్రికి వచ్చి ఎమ్మెల్యే కుటుంబసభ్యులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.

# కాళేశ్వరం కొట్టిన దెబ్బ.. ఆనాటి కథలు.. ఈటెలపై తుమ్మల ఫైర్




ఇంటర్నెట్ డెస్క్: బీజేపీ నేత, హైదరాబాద్ మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్ మాటల్ని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తప్పుబట్టారు. కాళేశ్వరం కమిషన్‌కు ఈటెల అసత్యాల వాగ్మూలం ఇచ్చారన్నారు. కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈటెల పొంతనలేని సమాధానం ఇచ్చారని, ఆయన చెప్పిన సబ్ కమిటీ.. కాళేశ్వరం కోసం వేసింది కాదన్నారు. కాళేశ్వరంకు శాంక్షన్ ఇచ్చిన తర్వాత పెండింగ్ ప్రాజెక్టుల కోసం వేసిన సబ్ కమిటీ అదని తుమ్మల క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రాణహిత, దేవాదుల, కాంతలపల్లి, తుపాకుల గూడెం పనుల కోసం సబ్ కమిటీ వేశారని మంత్రి తుమ్మల అప్పటి బీఆర్ఎస్ పాలనా సమయంలో జరిగిన విషయాల్ని గుర్తు చేసుకున్నారు. ఆ సబ్ కమిటీ కాళేశ్వరం బ్యారేజీలపై ఎలాంటి నివేదిక ఇవ్వలేదని.. కాళేశ్వరం నిర్మాణానికి సబ్ కమిటీ ఆమోదం తెలిపిందనడం అబద్ధమని మంత్రి చెప్పారు.కాళేశ్వరం కేబినెట్ ఆమోదం పొందలేదని మంత్రి తుమ్మల తేల్చిచెప్పారు. 'కాళేశ్వరం ఎప్పుడూ కేబినెట్ ముందుకు రాలేదు. పరిపాలన అనుమతులతోనే కాళేశ్వరం అమలులోకి వచ్చింది. ఈటెల రాజేందర్ ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చారు. కాళేశ్వరం ముందు ఈటలకు అబద్ధాలు ఆడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది. ఈటెల పట్ల గౌరవం ఉంది. కానీ ఆయన ప్రకటన చూసిన తర్వాత కొంత బాధేసింది. నేను స్వయంగా కమిషన్‌కు సబ్ కమిటీ రిపోర్ట్‌ను ఇవ్వాలి అనుకుంటున్న. కమిషన్ వివాదంలోకి నన్ను ఎందుకు లాగాల్సి వచ్చిందో ఈటెలే చెప్పాలి. తుమ్మల కూడ కాళేశ్వరం కోసం సబ్ కమిటీ రిపోర్ట్ పై సంతకం చేశారని ఇచ్చిన వాగ్మూలం బాధాకరం. కాళేశ్వరం కేబినెట్ ఉమ్మడి నిర్ణయం అని చెప్పడం సరికాదు. హరీష్ రావు అబద్దాల హరీష్ రావుగా మారిపోయారు'. అని ఈటెల అన్నారు. కాళేశ్వరం కేబినెట్ ముందుకు వచ్చినట్లు రుజువు చూపించాలని ఆయన ఈటెలను డిమాండ్ చేశారు. కాగా, తుమ్మల గతంలో బీఆర్‌ఎస్ పార్టీలో ఉండే వారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలోకి చేరి ప్రస్తుతం మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# రాష్ట్రానికి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష - కేటీఆర్

నీళ్లు, నిధులు, నియామకాలు అనే తెలంగాణ ఉద్యమం లక్ష్యాలను సాధించేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని గుర్తు చేశారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిందలు, దందాలు, చందాలతో ప్రజలను మభ్యపెడుతుందని ఆరోపించారు.

కాంగ్రెస్ విమర్శలకు కేటీఆర్ కౌంటర్

మేడిగడ్డ బ్యారేజీలో పలు అంశాలపై జరుగుతున్న విమర్శలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లలో ఒకదానిపై పగుళ్లు వచ్చినంత మాత్రాన ప్రాజెక్టును పనికిరాదని ప్రకటించడం తగదని అన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదికను అడ్డగోలుగా వాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్‌ఎస్‌పై దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ఈ నివేదికను ఎల్‌అండ్‌టీ సంస్థ తిరస్కరించిందని, మేడిగడ్డను అదే సంస్థ కట్టిందని తెలిపారు. అదే సంస్థతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎందుకు కట్టించిందని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు.

తెలంగాణ రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

తెలంగాణ రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్ర బీజేపీ మౌనాన్ని విమర్శించిన కేటీఆర్, జలాల అంశంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం బీఆర్‌ఎస్ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల పథకాల ద్వారా కేసీఆర్ ప్రభుత్వం సాగునీటిని రైతులకు అందించేందుకు విశేషంగా కృషి చేసిందని తెలిపారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వం అందితేనే రైతులకు భరోసా ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లాల్లో ఈ అంశంపై సమావేశాలు కొనసాగిస్తామని, ప్రజలముందు వాస్తవాలను ఉ ంచేందుకు ఎమ్మెల్యే హరీశ్ రావు ఆధ్వర్యంలో ప్రజెంటేషన్లు ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

# ఖజానా ఖాళీ! లోన్ కోసం వెయిటింగ్

హైదరాబాద్: : తెలంగాణ సర్కారుకు ఏప్రిల్? నెలలో అన్ని రకాలుగా కలిపి ?16,473 కోట్ల ఆదాయం సమకూరింది. ఇందులో ?12 వేల కోట్లకుపైగా నిధులు జీతాలు, పెన్షన్లు, అప్పుల కిస్తీలు, వడ్డీల చెల్లింపులకే పోయాయి. మిగిలిన నాలుగున్నర వేల కోట్ల ఆదాయంలో ప్రతినెలా ఇవ్వాల్సిన ఆసరా పెన్షన్లు, గ్రీన్?చానెల్?కింద మంజూరు చేయాల్సిన ఇతర కొన్ని ముఖ్య పథకాలకు ఖర్చు చేయగా మరికొన్ని నిధులతో కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లించారు. దీంతో కొత్త స్కీమ్?లను ప్రకటించినప్పటికీ.. వాటిని అమల్లోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పడుతున్నట్లు కనిపిస్తోంది. ఈ ఆర్థిక వివరాలు శుక్రవారం కాగ్ రిలీజ్ చేసిన నివేదికలో వెల్లడయ్యాయి.

అప్పులపై వడ్డీభారం మరింత..

గతేడాది ఏప్రిల్‌లో జీతాల కోసం రూ.3,847 కోట్లు ఖర్చు చేయగా, ఈసారి రూ.3,968 కోట్లకు పెరిగింది. పెన్షన్ల కోసం పోయినసారి రూ.1,335 కోట్లు ఖర్చు చేయగా, మొన్న ఏప్రిల్‌లో ఇది రూ. 1,569.86 కోట్లకు చేరింది. మరోవైపు అప్పులపై వడ్డీలు కూడా అత్యంత వేగంగా పెరుగుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో నెలకు సగటున రూ.1,900 కోట్ల వరకు చెల్లింపులు చేయగా.. ఈ ఏప్రిల్ నాటికి ఇది రూ.2,260 కోట్లకు ఎగబాకింది. వీటికి తోడు కిస్తీలకు ఈసారి ఏప్రిల్? నెలలో 4వేల కోట్ల రూపాయాలపైనే చెల్లించారు. ఆర్థిక లోటును పూడ్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అప్పులపై ఎక్కువగా ఆధారపడుతోంది.

ఏడాదిలో 5,230 కోట్లకు చేరిన అప్పులు..


2024 ఏప్రిల్‌లో రూ.2,246 కోట్లు అప్పులు చేయగా.. ఈసారి ఇది రూ.5,230 కోట్లకు పెరిగింది. అదే సమయంలో, మూలధన వ్యయం (క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్) తగ్గుముఖం పట్టింది. పోయినేడాది ఏప్రిల్‌లో రూ.3,119 కోట్ల మూలధన వ్యయం ఉ ండగా, మొన్నటి ఏప్రిల్‌లో ఇది రూ. 1,204 కోట్లకు తగ్గింది. మూలధన వ్యయం తగ్గడం అంటే మౌలిక సదుపాయాల కల్పన, దీర్ఘకాలిక అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపులు తగ్గిపోవడమేనని, ఇది భవిష్యత్ ఆర్థిక వృద్ధికి అడ్డంకిగా మారే అవకాశం ఉ ందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఆదాయం పెరిగినా.. ట్యాక్స్? రాబడి డౌన్ ఓవరాల్?గా పోయిన ఏడాది ఏప్రిల్ నెలలో వచ్చిన ఆదాయం.. ఈ సారి ఏప్రిల్?తో చూస్తే రూ.2 వేల కోట్ల పైనే పెరిగింది. కానీ, ఇందులో పన్నుల ఆదాయం రూ.600 కోట్లు పడిపోయింది. అయితే, అప్పులు ఎక్కువగా తీసుకోవడంతో మొత్తం ఆదాయం పెరిగిందని.. సాధారణంగా గతంతో చూస్తే కొంత రాబడి తగ్గినట్టేనని ఆఫీసర్లు అంటున్నారు.

# ముస్లీం సోదరులకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే గండ్ర

జయశంకర్ జిల్లా కేంద్రంలోని బాంబుల గడ్డ, గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని ఈద్గాలో బక్రీద్ పర్వదినం సందర్భంగా శనివారం ముస్లీం మత పెద్దలతో కలిసి వారు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందరర్భంగా ఎమ్మెల్యే జిల్లా ప్రజలకు ఈద్-ఉల్ ఆదా (బక్రీద్) శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్ఆర్ మాట్లాడుతూ%ొ% త్యాగానికి, సహనానికి, మతసామరస్యానికి ప్రతీకగా బక్రీద్ నిలుస్తుందన్నారు. ముస్లీం సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, మజీద్ లకు, షాదీఖానాలకు, కబరస్తాన్లకు నిధులిస్తూ వారి సంక్షేమం కోసం పనిచేస్తున్నామన్నారు. ఉపాధి, ఉద్యోగాల్లో, రుణ సౌకర్యాల్లో ముస్లీంలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. రాజీవ్ యువ వికాస్ లో ముస్లీం సోదరులకు ప్రత్యేక కోటా కేటాయించామన్నారు. పేద ముస్లీం కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందన్నారు. కులాల పేరుతో, మతాల పేరుతో రెచ్చగొట్టే రాజకీయ పార్టీలను ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి అన్ని వర్గాలను సమానంగా భావిస్తుందని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని రాబోయే రోజుల్లో ముస్లీం సోదరులు, అన్నివర్గాల ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# రూ.2.5 లక్షలు పలికిన మేకపోతు




సికింద్రాబాద్,(సందేశం టైమ్స్): బక్రీద్ సందర్భంగా మేకపోతు, గొర్రెలను బోయినపల్లిలోని పెన్షన్ లైన్‌లో వేలం వేస్తుంటారు. అందులో ఒకటి కర్ణాటక జాతికి చెందిన అంటెల్ మేకపోతు దీని ధర వేలు.. లక్ష.. రూపాయలు అనుకుంటే పొరపాటే. ఈ అంటెల్ మేకపోతు ధర అక్షరాలా రెండున్నర లక్షల రూపాయలు పలికింది. ఇది బోయినపల్లిలోని ఆజ్వా ఎక్సటిక్ ఫామ్‌కు చెందిన మేకపోతు. పంజాబ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆజ్మీర్, గుంటూరు, బంగ్లాదేశ్, బెంగాల్, లతో పాటు, పలు ప్రాంతాలకు చెందిన బ్రీడ్ మేకపోతులను ఈ ఫామ్‌లో ప్రతి సంవత్సరం బక్రీద్ పండుగ కోసం ప్రత్యేకంగా పెంచుతున్నట్లు నిర్వాహకుడు షకీబ్ తెలిపారు.ఇవి 120 నుండి 150 కిలోల పైనే బరువు తూగుతాయన్నారు. బక్రీద్‌ను పురస్కరించుకుని బోయినపల్లిలోని పెన్షన్ లైన్ ఫామ్‌లో ఏర్పాటు చేసిన ప్రదర్శన విక్రయాలను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ప్రారంభించారు. అయితే గత సంవత్సరం ఆజ్మీర్ బ్రీడ్ తెల్లవి, నల్ల మేకలకు బాగా డిమాండ్ వచ్చింది.. కానీ ఈసారి కర్ణాటకకు చెందిన అంటెల్ మేకపోతు రెండున్నర లక్షల రూపాయలు పలికింది.అయితే ఈ వేలం పాటను తిలకించడానికి వివిధ జిల్లాల నుంచి కూడా పెద్ద సంఖ్య లో ముస్లింలు వచ్చి మేకపోతులను, గొర్రెలను కొనుగోలు చేయడం విశేషం. ఈ సందర్భంగా నిర్వాహకుడు షకీబ్ మాట్లాడుతూ ప్రతీ ఏటా బక్రీద్ కోసం ప్రత్యేకంగా వివిధ రకాల మేకపోతు, గొర్రెలను పెంచి పండుగ ముందు రోజు వేలం వేస్తుంటామని తెలిపారు. అంతేకాకుండా ప్రత్యేక మేకపోతులను, గొర్రెలను కోసి కేవలం బిర్యాని వంట చేసి కులమతాలకు అతీతంగా నిరుపేదలకు పంచి పెట్టడం జరుగుతుందని తెలిపారు.

# తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదం..




హైదరాబాద్:(సందేశం టైమ్స్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు ప్రమాదాలపై ఎంతగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ ఏదో ఒక ప్రాంతంలో యాక్సిడెంట్లు జరుగుతునే ఉన్నాయి. గమ్యస్థానాలకు వెళ్లాలనే తొందరలో ఓవర్ స్పీడ్‌తో వాహనాలను నడుపుతున్నారు. ఈ క్రమంలోనే ప్రమాదాలు జరుగుతుండటంతో ఆయా కుటుంబాలు తీవ్ర శోకంలో ఉంటున్నాయి. తాజాగా మేడ్చల్ జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా.. మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వైద్యం కోసం ఆస్పత్రికి తరలించారు.పోలీసులకు స్థానికులు సమాచారం అందజేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. ఈ విషయం తెలియడంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదులాబాద్‌లో అర్ధరాత్రి విద్యుత్ స్తంభాన్ని కారు ఢీ కొంది. భార్గవ్ యాదవ్, వర్షిత్, ప్రవీణ్, దినేష్ కారులో ప్రయాణిస్తున్నారు. వీరిలో భార్గవ్ యాదవ్, వర్షిత్ మృతిచెందారు. దినేష్ పరిస్థితి విషమంగా ఉంది. మద్యం మత్తులో యువకులు రోడ్డు ప్రమాదం చేశారు. రిసార్ట్‌లో మద్యం తాగి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అత్యవసర సేవల్లో డయల్ 112

## కత్తిపోట్లకు గురైన వ్యక్తిని కాపాడిన ఫోన్‌కాల్
## టీజీఐసీసీసీ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి



హైదరాబాద్, (సందేశం టైమ్స్) : అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారిని ఆదుకోవడానికి సీఎం ఆదేశాలతో ఏర్పాటయిన డయల్ 112 సమర్థమైన సేవలను అందిస్తోందని టీజీఐసీసీసీ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గుర్తు తెలియని ఓ వ్యక్తి మరో వ్యక్తిని కత్తితో పొడిచాడని, గాయపడిన అతని పరిస్థితి విషమంగా ఉందంటూ గురువారం రాత్రి 10.07 నిమిషాలకు డయల్ 112 సిబ్బందికి ఒకరు ఫోన్ చేశారని ఆయన తెలిపారు. 'గాయపడిన వ్యక్తి కామారెడ్డి జిల్లా బాన్సువాడ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని తంగోజీపేట తండాలో ఉన్నాడని తెలిసింది.కంట్రోల్ రూం నుంచి బాన్సువాడ పోలీసులను అప్రమత్తం చేశాం. ఐదు నిమిషాల వ్యవధిలో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. అదే సమయానికి ఆంబులెన్స్‌ను పంపించాం. బాధితుడిని సకాలంలో ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది'అని వివరించారు. రాష్ట్రంలోని ఎక్కడి నుంచైనా ఆపదలో ఉన్నామని 112నంబర్‌కు కాల్ వస్తే శరవేగంతో స్పందిస్తామని తెలిపారు.

# బార్లకు భారీగా దరఖాస్తులు



బార్లకు భారీగా దరఖాస్తులు
గ్రేటర్‌లో 24 బార్లకు 3200పైగా
శుక్రవారం అర్ధరాత్రి దాకా స్వీకరణ
మిగిలిన 4 ప్రాంతాల్లో 123 దరఖాస్తులు
దరఖాస్తు ఫీజుతోనే 34 కోట్ల ఆదాయం
13న లాటరీ పద్ధతిలో బార్ల కేటాయింపు


హైదరాబాద్,(సందేశం టైమ్స్) : రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బార్ల ఏర్పాటుకు వ్యాపారుల నుంచి విశేష స్పందన లభించింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరపాలక సంస్థ (జీహెచ్‌ఎంసీ) పరిధిలో చివరి రోజున దరఖాస్తులు అందించేందుకు వ్యాపారులు పోటీ పడ్డారు. 24 బార్లకు ఏకంగా 3200పైగా దరఖాస్తులు అందినట్లు అధికారులు వెల్లడించారు. రాత్రి పొద్దుపోయే వరకూ దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుండగా.. మరో వందకుపైగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని 24 బార్లతో పాటు మహబూబ్‌నగర్, నిజామాబాద్, బోధన్, జల్‌పల్లి (సరూర్‌నగర్) మున్సిపాలిటీల పరిధిలో ఒక్కొక్క బార్ ఏర్పాటుకు గత నెలలో ఎక్సైజ్ శాఖ దరఖాస్తులు ఆహ్వానించిన విషయం తెలిసిందే. గత నెల 15న ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ.. రాత్రి వరకు కొనసాగింది. వ్యాపారుల మధ్య పోటీ వాతావరణం నెలకొల్పడానికి గతానికి భిన్నంగా ఈసారి దేశంలోని ఎక్కడి ఎవరైనా, ఎన్నైనా దరఖాస్తులైనా చేసుకునేందుకు అవకాశం కృపంచారు. నాలుగు రోజుల క్రితం వరకూ కేవలం 359 దరఖాస్తులే రాగా.. చివరి మూడు రోజులు ముహూర్తాలు బాగుండటంతో ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు స్వీకరణ గడువు శుక్రవారం సాయంత్రం 5గంటలకు ముగిసినా.. అధిక సంఖ్యలో వ్యాపారులు రావడంతో అర్ధరాత్రి వరకు స్వీకరణ ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే 3200 దరఖాస్తులు అందాయని, మరో వంద వరకు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మరోవైపు.. జల్‌పల్లిలో 49, మహబూబ్‌నగర్‌లో 44, నిజామాబాద్‌లో 15, బోధనలో 15మంది దరఖాస్తు చేసుకున్నారు.

ఆరు రెట్లు ఎక్కువగా..

జీహెచ్‌ఎంసీ పరిధిలో 2021లో 55 బార్ల ఏర్పాటుకు ప్రకటన జారీ చేయగా.. 1320 వరకు దరఖాస్తులు వచ్చాయి. అంటే అప్పట్లో ఒక్కో బార్‌కు సుమారుగా 22 మంది పోటీపడ్డారు. కానీ.. ఈ సారి 24 బార్ల ఏర్పాటుకు 3,200పైగా దరఖాస్తులు వచ్చినట్లు తెలిసింది. అంటే ఒక్కో బార్‌కు దాదాపు 130మందిపైగా పోటీ పడ్డారు. గతంతో పోలిస్తే దాదాపు 6రెట్లకుపైగా దరఖాస్తులు అందాయి.

# ఈసారి 69 అడుగుల
# విశ్వశాంతి మహాశక్తి గణపతి

## ఖైరతాబాద్ గణేషుడి రూపకల్పన పనులు ప్రారంభం



ఖైరతాబాద్, (సందేశం టైమ్స్) : ఈసారి వినాయక ఉత్సవాల్లో ఖైరతాబాద్ గణపతి విశ్వశాంతి మహాశక్తి గణేషుడిగా పూజలందుకోనున్నాడు. 69 అడుగుల ఎత్తుతో నాగసర్పంపై ఐదు తలల నాగుపాము నీడన మూడు తలలు, 8 చేతులతో శాంతమూర్తిగా గణపతి దర్శనమివ్వానున్నాడు. గణేషుడికి పూరీ జగన్నాథుడు ఓ వైపు, లలితా త్రిపుర సుందరీ దేవి మరోవైపున కొలువుదీరనున్నారు. అలాగే కుడి వైపు లక్ష్మీ సమేత హయగ్రీవస్వామి, కుడి వైపు గజ్జెలమ్మ తల్లిని ఆవిష్కరిస్తున్నారు.

గణవతి విగ్రహ రూపకల్పన పనులు మొదలయ్యాయి. మండపం కోసం వాడే కర్రకు పూజలు చేసి పనులు ప్రారంభించారు. గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, రాజ్యసభ సభ్యుడు ఎం అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, కార్పొరేటర్ విజయారెడ్డి కర్రపూజలో పాల్గొన్నారు.




## జిల్లాలో పెట్రేగిపోతున్న 'కల్తీ' మాఫియా
## రోజుకు రూ. కోట్లలో అక్రమ వ్యాపారం....
## నామమాత్రంగా ఆహారభద్రతా శాఖ తనిఖీలు

కరీంనగర్, (సందేశం టైమ్స్) : కల్తీ.. కల్తీ... ఆహారపదార్థాలు, వస్తువులు, నూనె, ఔషధాలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, పెట్రోల్, మద్యం వంటి ఇలా ప్రతి ఒక్కటీ కల్తీ అవుతోంది. పట్టణం, గ్రామీణ ప్రాంతమనే తేడా లేకుండా కల్తీ మాఫియా విజృంభించి ప్రజల ప్రాణాలను హరించే విధంగా కాలకుటవిషాన్ని విరజిమ్ముతున్నది. ఆహార పదార్థాలు, వస్తువులు, పప్పు దినుసుల కొనుగోలు సమయంలో అసలైనది ఏదో... నకిలీది ఏదో తేల్చుకోలేని పరిస్థితిలో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. కల్తీని అరికట్టి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాల్సిన ఆహారభద్రత (ఫుడ్‌సేఫ్టీ), విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, రెవెన్యూ ఇతర విభాగాల అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో జిల్లా వ్యాప్తంగా కల్తీ మాఫియా రెచ్చిపోతున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణం, గ్రామం అనే తేడాలేకుండా అంతటా కల్తీ మాఫియా విజృంభిస్తున్నది. కొందరు వ్యాపారులు కాసులకు కక్కుర్తిపడి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. జిల్లాలో కోట్ల రూపాయలు కల్తీ వ్యాపారం జరగుతున్నది. కల్తీ ఆహారంతో ప్రజల ఆరోగ్యాలు క్షీణిస్తూ ప్రమాదకరమైన వ్యాధుల బారినపడుతున్నారు. అక్రమ కల్తీ, నకిలీ దందాలను అరికట్టాల్సిన ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడంతో కల్తీ మాఫియా తన దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నది. కల్తీ ఆహార పదార్థాలు, వస్తువులు విక్రయిస్తున్న వ్యాపారులపై నామమాత్రంగా కేసులు నమోదు చేసి, జరిమానాలతో సరిపెడుతున్నారనే విమర్శలున్నాయి.

కరీంనగర్ కేంద్రంగా..

కరీంనగర్‌లో ఇటీవల విజిలెన్స్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్, కొంత కాలం కిందట కరీంనగర్ టాస్క్‌ఫోర్స్, సివిల్ పోలీసులు నిర్వహిచిన తనిఖీల్లో కల్తీ తినుబండారాల దందా వెలుగు చూసింది. గతంలోనూ నాసిరకం పప్పు దినుసులు, పశువుల కొవ్వుతో తయారైన వనస్పతి నూనె, కల్తీ ఇంజన్ ఆయిల్, నకిలీ డిస్టిల్డ్ వాటర్, నకిలీ వాహన విడి భాగాలు, కల్తీ పెట్రోల్, డీజిల్ ఇలా పలు వస్తువులకు నకిలీ లను అధికారులు పట్టుకున్నారు.

ఆహారాల్లో కృత్రిమ, గడువు ముగిసిన రంగులు

కరీంనగర్‌లో శుక్రవారం పలు హోటళ్లు, బేకరీలు, ఇతర ఆహార తయారీ కేంద్రాలను గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పి రోహిత్‌రెడ్డి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ వి అంకిత్‌రెడ్డిల బృందం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో జగిత్యాల రోడ్‌లోని 'విశ్వ కేక్ జోన్'లో కృత్రిమ రంగుల వాడుతున్నట్లు గుర్తించారు. కేక్‌లు, ఇతర బేకరీ పదార్థాలలో గడువు ముగిసిన రంగులు వాడుతున్నట్లు వెల్లడైంది. కిచెన్ అపరిశుభ్రంగా ఉంది. 10 వేల విలువైన గడువు ముగిసిన వస్తు, పదార్థాలను చెత్తబుట్టలో పడేశారు. కన్ఫెక్షనరీ కిచెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు సీజ్ చేశారు. విశ్వ కేక్ జోన్‌పై జరిమానా విధించేందుకు కేసు నమోదు చేయనున్నట్లు గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రోహిత్‌రెడ్డి తెలిపారు.

నేడు సురక్షిత ఆహార దినోత్సవం...

ప్రపంచ సురక్షిత ఆహార దినోత్సవం ప్రతి ఏడాది జూన్ 7న జరుపుకుంటారు. ఆహారభద్రత గురించి అవగాహన కల్పించేందుకు, ఆహార సంబంధిత వ్యాధులు, ఆరోగ్య సమస్యలను నివారించేందుకు, ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు ఈ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సురక్షిత ఆహారం కోసం అవసరమైన చర్యలను తీసుకునేందుకు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధుల కారణంగా ప్రతి ఏడాది 600 మిలియన్‌ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రతి సంవత్సరం 4.20 లక్షల వరకు మరణాలు సంభవిస్తాయని అంచనా. 2025 ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం థీమ్ 'ఆహార భద్రత'– సైన్స్ ఇన్ యాక్షన్. ఆహార జీవిత చక్రంలో ఆహార భద్రతను నిర్ధారించడంలో సైన్స్ పోషించే పాత్రను ఈ థీమ్ తెలుపుతుంది.

## బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరుల ర్యాలీ



సోమల, సందేశం టైమ్స్) : బక్రీద్‌ను పురస్కరించుకొని మండల కేంద్రమైన సోమలలో భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలి నుండి ఈద్గా వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సామూహిక ప్రార్ధనలను నిర్వహించారు. అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ అంటూ ప్రార్ధనలు చేసి నమాజ్ చదివి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుని పేదలకు నగదు తీపి మిఠాయిలు పంచిపెట్టారు. కందూరు పెద్ద ఉప్పరపల్లి నంజంపేట వంగ సాని వారి పల్లి నవాబుపేట ఇరికిపెంట గ్రామాలలో మసీదులలో ప్రార్ధనలు చేసి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## భీమా ఏజెంట్లకు అవగాహన సదస్సు



ఎంవిపి కాలనీ,(సందేశం టైమ్స్) : : జనరల్ ఇన్సూరెన్స్ ఫెడరేషన్ ఇంటిగ్రేటెడ్ , ఎంవిపి కాలనీ మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో భీమా ఏజెంట్లకు ఎడ్యుకేషనల్ సెమినార్ ను విశాఖలో నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ చీఫ్ రీజినల్ మేనేజర్ ఆర్.వరలక్ష్మి, రీజనల్ మేనేజర్ కే.శోభారాణి , న్యూ ఇండియా ఇన్సూరెన్స్ అధికారి వి.రాజా హాజరై ఏజెంట్లకు శిక్షణతో పాటు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ సీనియర్ డాక్టర్లు డి.వి.సత్య రావు, హేమంత్ బెహరా, మోహన్ మహారాజ్ పాల్గొని ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన చర్యలను ఏజెంట్లకు తెలియజేశారు. డాక్టర్ అరుణ్ కుమార్ సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ ముంబై సభ్యులు ప్రశాంత్ మాత్రే ,వర్మ, సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ రాపోలు సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జునరావు, పులి శ్రీనివాసరావు, లతోపాటు వైజాగ్ రీజనల్ కమిటీ ప్రెసిడెంట్ సాలూరు మోహన్ రావు, ముఖ్య సలహాదారు ఎస్ వి వి మోహన్ రావు, కార్యదర్శి పి.సాయిరాం తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది ఏజెంట్లు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## టీబీ వ్యాధి నివారణపై అవగాహన



యర్రగొండపాలెం, (సందేశం టైమ్స్) : : యర్రగొండపాలెం మండలంలోని వెంకటాద్రి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంటెన్సిఫైడ్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ముంద స్తు నిర్ధారణ, సత్వర వైద్యం అనే అంశాలపై సందేశాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా లెప్రసీ, క్షయ వ్యాధి ఆఫీసర్ డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ ఇంటెన్సిఫైడ్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లక్ష్యాలు, అమలు పద్ధతులు, ప్రత్యేక జాగ్రత్తలు వివరించారు. 18.5 కంటే తక్కువ బిఎంఐ ఉన్న వ్యక్తులు, మధుమేహం ఉన్నవారు, మద్యపానం, పొగత్రాగేవారు, 60 ఏళ్ల పైబడినవారు, గత ఐదేళ్లలో టీబీ చికిత్స తీసుకున్నవారు, వీరందరికీ రోగం పునరావృతం కావచ్చని తెలిపారు. గత మూడు సంవత్సరాల్లో టీబీ రోగులతో సన్నిహితంగా ఉన్నవారు, వారికి కొన్ని లక్షణాలు కనిపిస్తున్నవారు జాగ్రత్తగా ఉ ండాలన్నారు. గళ్ల పరీక్షలు, ఎక్స్-రే, అవసరమైన ఇతర రక్త పరీక్షలు నిర్వహించడం ద్వారా ముందస్తు గుర్తించి తక్షణ చికిత్స అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా టీబీ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం, వారు తమ ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండేలా చేయడం, రోగాన్ని శాశ్వతంగా నిర్మూలించాలనే లక్ష్యంతో ఆరోగ్య శాఖ కృషి చేస్తోందని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పరీక్షలు చేయించుకోవాలని, తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డీపీఎన్ సురేష్, పీపీఎం కోటేశ్వరరావు, ఏహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ యదిద్యా, వెంకటాద్రిపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కోట నాయక్, డాక్టర్ నాయబ్ రసూల్, పీసీహెచ్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, హెచ్ఈఓ రంజన్, టీబీ సూపర్‌వైజర్ సౌమ్య, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

కనిగిరి, (సందేశం టైమ్స్) : కనిగిరి గ్రంథాలయం నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలు తో ముగిశాయి. ముగింపు సభలో గ్రంథ పాలకుడు అహ్మద్ షరీఫ్ మాట్లాడారు. 40 రోజుల పాటు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి రోజూ తెలుగు, ఇంగ్లీష్‌లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కథలు చదవటం, రాయడం, చదరంగం, క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన, సెమినార్, డెస్టర్ గేమ్, లుడో, స్నేక్ అండ్ లాడర్, త్రీ ఇన్ వన్, కబడ్డీ ఆటలు, పాటల పోటీల్లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

## ఇష్టానుసారంగా పశువులను వదులుతున్న యజమానులపై

### కఠిన చర్యలు తీసుకుంటామని అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ ఓ ప్రకటన ద్వారా హెచ్చరించారు



అనంతగిరి మండలం,(సందేశం టైమ్స్) : పశువులను విచ్చలవిడిగా వేసవి కాలం కావడంతో, పంట పొలాలన్నీ ఖాళీగా ఉన్నాయని వదిలి వేయుట కారణంగా ప్రజలు, ప్రయాణికులు వాహనములో రాకపోకలకు తీవ్ర అవరోధం కలుగుతు ప్రమాదాలకి గురి అవుతున్నారు. ఈ యొక్క ప్రమాదంలో మనుషులు మృతి చెందడం మరియు తీవ్రంగా గాయపడటం జరుగుతుంది. ఆ యొక్క ప్రమాదాలకి కారణమైన నిర్లక్ష్యపు పశువుల యజమానులపై చట్టపరంగా కేసులు నమోదు చేయబడుతాయి. అలాగే ఈ యొక్క ప్రమాదాలలో వాహనాలు మరియు ఆ యొక్క పశువులు కూడా తీవ్రంగా నష్టపోతున్నాయి. కావున పశువుల యాజమానులు తమకు సంబందించిన పశువులను కాపల దారులు లేకుండా రోడ్లపై వదిలి వేయరాదు. సాయంత్రం తప్పక తమ యొక్క ప్రదేశాల్లో వాటిని జాగ్రత్తపరుచుకోవాలి. ఈమేరకు యజమానులు మేత మేపేందుకు కాపురుల సంరక్షకులలోనే ఉంచాలని సూచించారు. ఎస్సై అనంతగిరి.

## వంట నిర్వాహకులు నైపుణ్యం పెంచుకోవాలి




మార్కాపురం, (సందేశం టైమ్స్): ప్రభుత్వ పాఠశాలల్లో వంట నిర్వాహకులు నైపుణ్యం పెంచుకోవాలని, విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించేందుకు ప్రయత్నించాలని మార్కాపురం ఎంఇఒ-2 కె శర్వాణి కోరారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం ఏజెన్సీ నిర్వాహకుల శిక్షణ తరగతులు నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఇఒ శర్వాణి భోజనం లో రుచి, శుచి, శుభ్రత నైపుణ్యాలు కలిగి ఉండాలన్నారు. మెరుగైన పనితీరు కోసం విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు ఇచ్చే ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టేటప్పుడు మన పిల్లలుగా భావించాలన్నారు. విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ ప్రోగ్రాం అసోసి యేట్ చెన్ను దివ్యశ్రీ మాట్లాడారు. పోషకాహారం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. పోషికాహార లోపాన్ని, ఆహార బలవర్ధకతతో 'ఎఫ్' గుర్తు కలిగిన నూనె, ఉప్పు, పాలు, ఇతర నిత్యావసర సరుకులను వంట తయారీలో వినియోగించాలన్నారు. విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి తొండమల్ల రంగారావు మాట్లాడుతూ ఆహార బలవర్ధకత ప్రాముఖ్యత, తాగునీరు, పరిసరాల పరిశుభ్రతతో పాటు వంటశాలలో పాటించాల్సి న జాగ్రత్తలు వివరించారు. కాచి చల్లార్చిన నీటిని తాగడం వలన అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చు అని తెలిపారు. అనంతరం వంటల పోటీలు నిర్వహించారు. వంటల పోటీల్లో రుచిగా, శుభ్రతగా తయారు చేసిన వారిని అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. యర్రగొండపాలెం: యర్రగొండపాలెం పట్టణంలోని విద్యాశాఖ భవనంలో శుక్రవారం వంట కార్మికుల శిక్షణా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో బండారు శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధతో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారని, వాటిలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రధానమైనదని అన్నారు. మధ్యాహ్న భోజన తయారీలో ఎటువంటి లోపాలు ఉండరాదని, ఏమైనా సమస్యలు వుంటే పాఠశాలల పున్న ప్రారంభంలోపు పరిష్కరించుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సమయ పాలనతో వంటలు వండి రుచికరంగా పోషక విలువలతో కూడిన భోజనం అందించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనన్నారు. పరిశుభ్రత విషయంలో కానీ, వంట తయారీ విధానంలో కానీ, పదార్థాలు వేసే పరిమాణంలో కానీ, కూరగాయలు తదితర అంశాలతో పాటు వంట కార్మికుల గైర్హాజరు విషయాలలో ఎటువంటి సర్దుబాటు ఉండరాదని చెప్పారు. సక్రమంగా లేకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంఈవో ఆంజనేయులు మాట్లాడారు. అనంతరం వంట కార్మికులకు కుకింగ్ మేళా నిర్వహించి వండిన పదార్థాలు ప్రదర్శించి పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు ప్రదానం చేశారు. కోర్సు డైరెక్టర్ మల్లా నాయక్, సిఆర్‌పిలు, మండలంలోని వంట కార్మికులు పాల్గొన్నారు.

## స్టాక్ పాయింట్స్ పరిశీలన



నాగులుప్పలపాడు, (సందేశం టైమ్స్) : రైతుల వద్ద ఉన్న బర్లీ పొగాకును కొనుగోలు చేసేందుకు స్టాక్ పాయింట్లను పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగా మండల పరిధిలోని ఉప్పుగుండూరు మార్కెట్ యార్డు గోడౌన్‌ను మార్క్‌ఫెడ్ డిఎం హరికష్ణ శుక్రవారం పరిశీలించారు. ఈ గోడౌన్‌లో ఎన్నిచెక్కులు నిల్వ చేయవచ్చుననే వివరాలను అడిగి తెసుకున్నారు. ఈ గోడౌన్‌లో సుమారు 20 లారీల సరుకు నిల్వ చేయవచ్చునని అంచనా వేశారు. ఈ సందర్భంగా మార్క్‌ఫెడ్ డిఎంను పొగాకు రైతులు కలిసి ఉప్పుగుండూరు మార్కెట్ యార్డులోనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మార్కెఫెడ్ ఢిఎం మాట్లాడుతూ ప్రస్తుతం తాము స్టాక్ పాయింట్లను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని తెలిపారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006